సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 28 డిసెంబర్ 2023 : పేజీలు 9

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఈఓ



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం బుధవారం ఆయన మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, కలిచెర్ల తెలుగు ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధనా విధానంలో మార్పు రావాలి బోధనలో టెక్నాలజీ ఉపయోగించాలి, విద్యార్థుల సర్వతముఖాభివృద్ధే లక్ష్యం అన్నారు. డిఇఓ ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించారు. విద్యార్థులతో

మిగతా 2లో

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే

## 6 సూత్రాల పథకం అమలు

**- ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో రాహుల్ గాంధీని కలిసిన డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**

**- ఆంధ్రప్రదేశ్ ప్రగతి కాంగ్రెస్ తోనే సాధ్యమన్న తులసిరెడ్డి**

**వేంపల్లె మేజర్ న్యూస్:**రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే 6 సూత్రాల పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన దేశ రాజధాని ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో రాహుల్ గాంధీని కలిసి, సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాష్ట్ర స్థితిగతులపై వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అరణ్యవాసం అయిపోయిందన్నారు. తిరిగి కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం వచ్చిందన్నారు. అలాగే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్య ఠాగూర్ కు లేఖను సమర్పించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వాల వైఫల్యాలపై క్షేత్రస్థాయిలో భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేసేందుకు సంసిద్ధం కావాలని కోరారు. అంతేకాకుండా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టి గెలుపు కోసం కృషి చేద్దామని చర్చించుకున్నారు.





## ఎంపి లాడ్స్‌కు సంబంధించిన బిల్లులను

# వెంటనే ఆన్లైన్ చేయాలి

-రూ.10కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు

-ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నత స్థాయి దృష్టికి తీసుకురావాలి - జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్

వివరాలు 2లో



వివరాలు 3లో

### భవిష్యత్తుకు గ్యారెంటీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

### గర్భిణులకు, బాలింతలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి



వివరాలు 5లో



వివరాలు 8లో

### అంగన్వాడీలకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తాం



## అంగన్వాడీలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** బుధవారం మధ్యాహ్నం స్థానిక వైసీపీ కార్యాలయం నందు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుని కలిసి పలు రకాల డిమాండ్లపై వినతిపత్రం సమర్పించారు.అదే విధంగా అంగన్వాడీ వర్కర్లు , హెల్పర్లు, వారి సమస్యలను క్లుప్తంగా విని త్వరలోనే సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కార మార్గంగా చూపుతామని వారికి హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ,అనంతరం ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు,ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివ సాయి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



**వీరబల్లి మేజర్ న్యూస్:**మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపీడీవో మల్లేశ్వరి ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి ధర్మారెడ్డి లు బైజుస్ ట్యాబ్ లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు పట్ల జగనన్న ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకొని ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు కార్యక్రమం ద్వారా ఉన్నతంగా తీర్చి దిద్దిన్దన్నారు. అలాగే పాఠశాలల్లో ఎన్నో వస్తువులు ఏర్పాటు చేసి పాఠశాలల పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా చేసిందన్నారు. ముఖ్యంగా విద్య పట్ల అనేక సవరణలు తీసుకొచ్చి విద్యా వ్యవస్థని సమూలంగా మార్పు చేసి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచిందన్నారు. అలాగే కేవలం ప్రైవేట్ పాఠశాలలకే పరిమి ఆంగ్ల మాధ్యమాన్ని గవర్నమెంట్ పాఠశాలలో కూడా చేర్చి ఆంగ్ల విద్యను దగ్గర చేసినదన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:**స్థానిక సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జేఈ శివ దినేష్ వెల్లడించారు. పులివెందుల రోడ్డులోని కొత్త కందుల కాంప్లెక్స్, బిజిఎస్ ఎలక్ట్రానిక్స్, రాయచోటి బైపాస్ రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ఎన్ కాలనీ, ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం, ఫైర్ స్టేషన్, గురుకుల పాఠశాల తదితర ప్రాంతాల్లో ఉదయం 8.00 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, అలాగే వైఎస్ఆర్ పార్కు, పోలీసుస్టేషన్, కాపువీధి, గాండ్లవీధి, పాతపేట, మెయిన్ బజార్, అమ్మవారిశాలవీధి తదితర ప్రాంతాల్లో రాత్రి 8.00 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ముందస్తు సమాచారాన్ని బట్టి వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో 16వ రోజు సమ్మె కార్యక్రమాన్ని కొనసాగిం చడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్. భైరవప్రసాద్ మాట్లాడుతూ.. బద్వేల్ నియోజకవర్గంలో అంగన్వాడి టీచర్లు ,వర్కర్లు, మినీ అంగన్వాడి వర్కర్లు ఓట్లు, ఓటు శాతం తోనే గెలుపు ఓటమిలు మేము తేలుస్తామని వార న్నారు. .16 రోజులుగా రోడ్డున ఎక్కి సమ్మె చేస్తా ఉంటే ఏ రోజు వచ్చి మాకు హామీ ఇవ్వలేదని వారన్నారు. ఎలక్షన్ ముందు ఒక మాట ఎలక్షన్ అయిపోయి గెలిచిన తర్వాత ఒక మాట ఎంతవరకు సబబు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిన్నటి దినమున చర్చలు అని అంగన్వాడీలను తక్కువ చూస్తూ వేతనాలు పెంచము అంటూ ఒట్టిచేతుల పంపేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి నోరు విప్పి కనీస వేతనాలు పెంచుతామని చెప్పాలని వారి డిమాండ్ చేశారు. చెప్పకుంటే సమ్మె నుండి నిరవధిక నిరాహార దీక్షలు కూర్చుంటామని వారు హెచ్చరించారు. సిఐటియు మండల నాయకులు చిన్నగా చిన్నయ్య జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు వినోదమేరి పోరుమామిళ్ల మండల కార్యదర్శి దస్తగిరిమ్మ జ్యోతిమ్మ, రేణుకమ్మ రమాదేవి లక్ష్మీదేవి అంజనమ్మ సుధా స్వాతి అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఈఓ

**(మొదటి పేజీ తరువాయి)**వివిధ ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మోడల్ లెసన్ తీసుకొని ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థుల అభ్యసనా స్థాయిని పరిశీలించారు. ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యా విధానంలో చోటుచేసుకుంటున్న వినూత్న మార్పులక నుగుణంగా ప్రతి ఒక్కరు తమ బోధనలో మెళు కువలు నేర్చుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బైజూస్ కంటెంట్ తో పాటు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ లను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలన్నారు. ఈ సందర్భంగా ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ను బోధించే విధానాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వారి సందేహాల నివృత్తి చేసి అవసరమైన సూచనలు చేశారు. ఉపాధ్యా యులు చిత్తశుద్ధితో పనిచేసి వంద శాతం ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. దీనికోసం ఇదివరకే విద్యాశాఖ చే రూపొందించిన ప్లాన్ ఆఫ్ యాక్షన్ ను అమలు చేయాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో అమలవుతున్న పంచతంత్ర కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి పాఠశాలలోనూ ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్మెంట్ లో విద్యార్థులు సాధించిన మార్కులను పరిశీలించారు. ఉపాధ్యాయులు పరీక్షా ఫలితాలను విశ్లేషించుకుని చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించి వారి ఉత్తీర్ణతా శాతం సాధించేలా చూడాలన్నారు. జగనన్న విద్యా కానుక ద్వారా విద్యార్థులకు అందించే యూనిఫామ్, షూస్ లను కూడా పరిశీలించారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు యూనిఫామ్, షూస్ ధరించి రావాలని సూచించారు. ఎక్కడైనా యూనిఫామ్ షూస్ విద్యార్థులకు సరిపోకపోయినా నాణ్యత లోపించిన తన దృష్టికి తీసుకువచ్చి విద్యార్థులకు మరో జత షూస్ యూనిఫామ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను రూపొందించింది అమలు చేస్తునట్లు తెలిపారు. ప్రతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు మనోహర్, రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీలాడ్స్ నిధులకు సంబంధించిన బిల్లులను వెంటనే ఆన్లైన్ చేయాలి

**అన్నమయ్య బ్యూరో,మేజర్:** అన్నమయ్య జిల్లాలో ఎంపీ లాడ్స్ రూ.10 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను పిఎఫ్ఎంఎస్ లో వెంటనే ఆన్లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీసి హాలులో... ఎంపీ ల్యాడ్స్ నిధులతో జిల్లాలో చేపట్టిన పనుల పురోగతిపై సిపిఓ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుఎస్, ఇరిగేషన్, మున్సిపల్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఆయా శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన పనులు ఎన్ని, పూర్తి చేసినవి ఎన్ని, ఇంకనూ పూర్తి చేయాల్సినవి ఎన్ని, నాణ్యతగా పనులు పూర్తి చేస్తున్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా తదితర అంశాలలో సమీక్ష నిర్వహించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. అన్నమయ్య జిల్లాలో ఎంపీ లాడ్స్ నిధులతో ప్రణాళిక ప్రకారం ప్రాధాన్యత పనులను చేపట్టడం జరిగింది. సదరు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులను పిఎఫ్ఎంఎస్ ఆన్లైన్లో వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు ఎన్ని బిల్స్ అప్లోడ్ చేశారు, ఇకెన్ని చేయాలని అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. పూర్తి అయిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లులు అప్లోడ్ చేయాలన్నారు. పనుల పూర్తిలో నాణ్యతలో ఎక్కడా రాజీపడరాదు. ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నత స్థాయి దృష్టికి తీసుకురావాలి. లక్ష్యం మేరకు పనులను పూర్తి చేయడంలో చిత్తశద్ధితో కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో సిపిఓ కృష్ణా నాయక్, ప్లానింగ్ శాఖ ఏడి వెంకట్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ప్రసన్న కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి, రాయచోటి, మదనపల్లి, బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్లు, ఆయా ఇంజినీరింగ్ శాఖల ఈఈలు, జేఈలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**-జడ్పీ ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి- వెంకట రమణారెడ్డి..**



**కడప మేజర్ న్యూస్:**జిల్లాలోని గ్రామీణ సచివాలయంలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జెడ్పి ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి వెంకటరమణారెడ్డి అన్నారు, బుధవారం సచివాలయం సిబ్బందికి నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ లో మూడవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కాలములో తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని తమ తమ ఉద్యోగ నిర్వహణలో మెలకువలను నైపుణ్యాలను మెరుగుపరుచుకొని గ్రామాలలో ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలన్నారు, గ్రామీణాభివృద్ధిలో చురకగా పాల్గొని ప్రజల సంక్షేమము, గ్రామీణాభివృద్ధి పెంపుదించవలసినదిగా సూచించారు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ కార్యాలయ పరిపాలన అధికారి సి రామకృష్ణయ్య మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నతాధికారుల పట్ల , గ్రామస్తుల పట్ల గౌరవభావంతో ఉంటూ ప్రజల సమస్యలను సహృదయంతో అర్థం చేసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. ఉద్యోగి తమ జాబ్ చార్ట్ ప్రకారం కచ్చితంగా పనిచేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ , రీజనల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-ఆర్ డి వో శ్రీనివాసులు**

**దువ్వూరు, మేజర్ న్యూస్:**దువ్వూరు లో ఈ నెల 29వ తేదిన శుక్రవారం జగనన్న చెబుదాం కార్యక్రమం స్థానిక బంగ్లా ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జగనన్న చెబుదాం గ్రీవెన్స్ లో జిల్లా నుంచి వివిధ శాఖల అధికారులు మండలంలోకి చేరుకొని, మండలంలో గల సమస్యలన్నిటిని పరిష్కరించే విధంగా స్టాళ్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కావున దువ్వూరు మండలంలో ప్రజలందరూ మీ యొక్క సమస్యలను అర్జీ రూపంలో అధికారులకు విన్నవించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు తాహసిల్దార్ రామకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి ,ఈవోపీఆర్డి శివప్రసాద్, ఎంపీపీ కానాల జయచంద్రరెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పశువుల్ని కాపాడిన గో సంరక్షణ సమితి

**మదనపల్లి మేజర్ న్యూస్ :**అక్రమంగా గోవధకు తరలిస్తున్న 40 పశువులను మదనపల్లి గో సంరక్షణ సమితి, బిజెపి, ఆర్ఎస్ఎస్, విహెచ్పి నేతలు స్థానిక బైపాస్ రోడ్డులో బుధవారం సాయంత్రం అడ్డుకుని పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి రెండవ పట్టణ ఎస్ఐ వెంకటసుబ్బయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. తమిళనాడుకు చెందిన ఆంజనేయస్వామి లారీ ట్రాన్స్పోర్ట్ ద్వారా ఓ ముఠా అనంతపురం జిల్లాలో 40 పశువులను కొనుగోలు చేసి వాటిని ఓ లారీలు కుక్కి బలవంతంగా అక్రమ మార్గంలో తమిళనాడు కు తరలిస్తుండగా స్థానిక గో సంరక్షణ సిబ్బందికి పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన పశువులను పోలీసులను తమకు అప్పగించి ఫిర్యాదు చేశారన్నారు. వెంటనే గో సంరక్షణ సమితి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పశువులను స్వాధీనం చేసుకుని స్థానిక టమోటా మార్కెట్ యార్డుకు తరలించి గోశాల కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా విహెచ్పి నాయకులు బాలాజీ తదితరులు మాట్లాడుతూ.. గో సంరక్షణ సమితి పశు వులను పట్టుకుని పోలీసులకు అప్పగిస్తున్న మరోవైపు ఎలాంటి కేసులు కూడా నమోదు చేయకుండానే వదిలిపెట్టేస్తున్నారని పోలీసుల తీరిపై వారు మండిపడ్డారు. పశువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలంటే పోలీసులు తమిళనాడులోని గోవధశాలకు పశువులను అక్రమంగా తరలించే నిందితులపై కఠినమైన కేసులు నమోదు చేసి అరెస్టు అనంతరం, వాహనాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com



## వృద్ధాశ్రమంలో అన్నదానం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్!** వివేకానంద వృద్ధాశ్రమం నందు డాక్టర్ ఎస్ వి వి ప్రసాద్ 17వ వర్ధంతి సందర్భంగా ఎస్ వి వి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ ఎస్. కళ్యాణ చక్రవర్తి వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్ ప్రసాద్ పోరుమామిళ్ల పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజల మన్నలను పొందారు అని కొనియాడారు. వైద్య సేవలతో పాటు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పోరుమామిళ్ల పట్టణ ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. డాక్టర్ ప్రసాద్ మరణాంతరం ఆయన కుమారుడు ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఎస్ వి వి చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి ట్రస్టు ద్వారా అనాధలకు, పేద విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమస్త సభ్యులు శ్రీధర్, మద్దిలేటి వెంకటసుబ్బయ్య, నాని, సతీష్ పాల్గొన్నారు.

## అంబులెన్స్, బైకు ఢీకొని ఇరువురుకి గాయాలు




**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు పట్టణం లోలో బుధవారం ప్రధాన రహదారి గల కడప టు తిరుపతి జాతీయ రహదారిపై హీరో షోరూం వద్ద అంబులెన్స్, బైక్ ఢీకొనడంతో బైక్ మీద పోతున్న రాఘవరాజు పురమునకు చెందిన ఇరువురికి గాయాలు అయ్యాయి.అంబులెన్స్ డ్రైవర్ వినయ్ స్వల్పంగా గాయపడ్డారు.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రైల్వే కోడూరు ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రికి తరలించారు.

## సమస్యలు పరిష్కార దిశగా ఏపీ టూరిజం డైరెక్టర్



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :**రైల్వేకోడూరు పట్టణంలోని అంకమ్మ నగర్లో రెండవ సచివాలయంలో ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర బుదవారం ప్రజా సమస్యలను సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి సమస్యలను అప్పటికప్పుడు పరిష్కారదిశగాచర్చించారు. ప్రతి చిన్న విషయమును కూడా పెద్ద సమస్యగా భావించి పరిష్కారం అయ్యేటట్లుగా చూస్తున్నారని స్థానికులు అంటున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర తో పాటు బూత్ కన్వీనర్ నాగరాజా, మహమ్మద్, పవన్ సాయి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు -టిడిపి యువ నాయకులు రితేష్ రెడ్డి

**పోరుమామిళ్ళ, మేజర్‌న్యూస్:**పల్లె పల్లెకు రితేష్ అన్న అంటూ సాగిన పాదయాత్ర 22రోజులు 410కిలోమీటర్లు ఆలుపేరుగని వీరుడులా కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లోని 7 మండలాలు వేలాదిమంది జనాలతో కలిసి ,అందరితో అడుగులో అడుగులు వేస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ,మీకు నేనున్నానని భరోసా ను కల్పిస్తూ ముందుకు సాగిన వైనం. నా ఈ పాదయాత్రలో ప్రజల కష్టాలను, ప్రజల బాధలను పంచుకున్నానని రాబోయే ఎన్నికల్లో మనమందరం కష్టపడి మన అభ్యర్థిని గెలిపించుకొని, మన సమస్యలను పరిష్కరించుకుందాం అని బుధవారం పాదయాత్ర ముగింపు సభలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రితేష్ కుమార్ రెడ్డి ప్రసంగించారు. ఈ పాదయాత్రకు సహకరించిన బద్వేల్ నియోజకవర్గ ప్రజలందరికీ చేతులు జోడించి నమస్కరిస్తున్ననీ తెలియజేశారు .ఇక నా జీవితం బద్వేల్ నియోజకవర్గం ప్రజలకు అంకితం చేస్తానని తెలిపారు.



# 9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒక కూలి అరెస్ట్



**రామాపురం, మేజర్‌న్యూస్:**పాలకొండ లోని కోర్తిమడుగు బీటు లో కోర్తిపెంట వద్ద అక్రమంగా తరలించడానికి 9 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఒక కూలిని అదుపులో తీసుకుని అరెస్ట్ చేసినట్లు వంగిమళ్ళ బీటు సెక్షన్ ఆఫీసర్ భరణి కుమార్ తెలిపారు పాలకొండల్లో కోర్తిమడుగు బీటులో ఎర్రచందనం అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్నట్లు రహస్య సమాచారం రావడంతో రాయచోటి రేంజ్ అధికారి స్ఫూర్తి ఆదేశాల మేరకు దాడి చేసి 9 ఎర్రచందనందుంగలు స్వాధీనం చేసుకొని తమిళనాడు రాష్ట్రం త్రిరువరణమలై కు చెందిన కూలి కృష్ణమూర్తిని అదుపులోకి తీసుకొని260 కేజీల బరువు రూ 1,21,459 విలువ గల తొమ్మిది దుంగలను స్వాధీనం చేసుకొని నిందితుని తిరుపతిలోని రెడ్ శాండిల్ కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు ఈ దాడి చేసిన వారిలో బీట్ ఆఫీసర్లు మహబూబ్ బాషా బేస్ క్యాంప్ సిబ్బంది గురయ్యా ఖాదరవల్లి శీను రెడ్డయ్య రమణ కేశవ పాల్గొన్నారు

## భవిష్యత్తుకు గ్యారెంటీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

### - మదనపల్లె నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దొమ్మలపాటి రమేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి,ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మదనపల్లె నియోజకవర్గం టిడిపి ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మదనపల్లి నియోజకవర్గ క్లస్టర్,యునిట్,బూత్ ఇంచార్జిల సమీక్ష సమావేశం నిర్వహించారు.రానున్న పది రోజుల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.అలాగే భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ఇంటింటికీ నమోదు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ చూపుతూ 98 శాతం పూర్తి చేసిన రామసముద్రం మండలానికి చెందిన రాజేంద్రను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,బీసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య,మాజీ కౌన్సిలర్లు రాధ,పులి మహాలక్ష్మి,బాబు నాయుడు,పార్లమెంట్ మహిళా నాయకురాలు విజయమ్మ,పట్టణ ఉపాధ్యక్షులు యర్ర బల్లి వెంకట రమణా రెడ్డి,మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,ఎస్.ఎల్.వి రఘు,సోమశేఖర్ నాయుడు,మేకల రెడ్డి శేఖర్,మైనారిటీ నాయకులు ఎస్.ఎం.రఫీ, సికిందర్,నిసార్ అహ్మద్,దాదు,నాయకులు చల్లా నరసింహులు,చుక్కా విజయ్ కుమార్,రెడ్డెప్ప రెడ్డి,ప్రభాకర్,మల్లెం ప్రకాష్ నాయుడు,కాశీ శ్రీరామ్, పసుపులేటి శ్రీనివాసులుతోపాటు క్లస్టర్,యునిట్, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

### - ప్రతి ఇంటికి జనసేన-టిడిపి కార్యక్రమంలో నాయకులు స్పష్టం



**రామసముద్రం,మేజర్ న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గం, రామసముద్రం మండలంలో 39వ రోజు మదనపల్లె జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత మరియు రామసముద్రం మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ అధ్యక్షతన రామసముద్రం ఆంజనేయ స్వామి కాలనీలో ప్రతి ఇంటికి జనసేన,టిడిపి ఉమ్మడి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన,టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చే సంక్షేమ పథకాలు అమలు గురించి,రామసముద్రం మండలం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని,అయితే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇపుడు అధికారంలోకి వచ్చిన తర్వాత నాయకులు వాటిని ఇప్పటికీ అమలు చేయకపోవడం దురదృష్టకరమని,అంగన్వాడీ ల దారిలోనే వాలంటీర్లు ఉద్యమం,సమ్మె చేస్తున్న వైనం ఈ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అనడానికి ప్రత్యక్ష సాక్ష్యాలన్నారు.ప్రజలు జనసేన,టిడిపి ఉమ్మడి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి ఉమ్మడి ప్రభుత్వాన్ని తీసుకుని రావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు,చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,రామసముద్రం మండల ప్రెసిడెంట్ విజయ్ గౌడ్,ప్రశాంత్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్,శ్రీకాంత్,అశోక్ కుమార్,ఈశ్వర్ రెడ్డి,చంద్రప్ప,చినుస్వామి.రమణ,సురేష్,పవన్మదనపల్లి నియోజకవర్గం స్టూడెంట్ వింగ్ ఉపాధ్యక్షుడు జనసేన సోను,నాయకులు ధరణి రాయల్,లక్ష్మీపతి,తొక్కోల శివ,షేక్ బహదూర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## 29న శ్రీ కోదండ రామాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట

**వల్లూరు మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన వల్లూరులోని తూర్పు వీధిలో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 29న శుక్రవారం ధ్వజస్తంభ పునః ప్రతిష్టను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ధ్వజస్తంభ, కళ్యాణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. అలాగే ఇక్కడికి వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు, ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా ముందుగా 28న గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు కలశ ఆరాధన మూర్తి శ్వర మూలమంత్ర హెూమములు నిర్వహిస్తున్నారు.

## బడుగుల సమస్యలపై కలసిరండి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** బడుగు, బలహీనర్గాలు,అగ్రకుల పేదల సమస్యలపై భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) అన్నమయ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యాప్త పర్యటనలో భాగంగా బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలంలో బాస్ నాయకులు పర్యటించారు.బాస్ వ్యవస్థాపకులు పి.టి.యం శివప్రసాద్ ఆదేశం మేరకు అన్ని మండలాల్లో బాస్ కమిటీలు ఏర్పాటు చేయుటకు సన్నాహా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాస్ జిల్లా అధ్యక్షులు ముత్యాల మోహన్ భారతీయ అంబేడ్కర్ సేన ఆవశ్యకత గురించి మరియు గత పది సంవత్సరాలుగా బాస్ చేసిన ఉద్యమాలు,సాధించిన విజయాలు ప్రజలకు తెలియజెప్పుతు తద్వార ప్రజలను చైతన్యపరిచారు. యస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, అగ్రకుల పేదల న్యాయమైన సమస్యలపై చట్టబద్ధమైన పోరాటాలు చేయుటకు కమిటీలను సమాయత్తం చేయటం జరుగుతుంది అని తెలిపారు. బాస్ రాష్ట్ర కార్యదర్శి కే.వి.రమణ, బాస్ జిల్లా అధ్యక్షులు ముత్యాల మోహన్, బాస్ జిల్లా కార్యదర్శి యస్. సింగన్న, బాస్ నాయకులు ధర్మ, కర్ణాటక యాదవ సంఘం నాయకులు వెంకటేష్, కర్ణాటక నాయకులు లాయర్ వెంకటేష్, అంజనప్ప, డ్రైవర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ఆదుకోవాలి

### - కాంగ్రెస్ నాయకుడు తిరుపాల్ రెడ్డి



**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** మిర్చి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సింహాద్రిపురం మండలం కుమ్మరాంపల్లి గ్రామం పరిధిలో సాగుచేసిన మిరప పంటను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకృతి వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ దపా ఎక్కువ విస్తీర్ణంలో మిరప పంట రైతులు సాగు చేయలేకపోయారు అన్నారు. అరకొరగా మిరప పంట సాగు చేసిన ధర గిట్టుబాటు కాలేదని రైతులు తెలిపినట్లు తిరుపాల్ రెడ్డి వెల్లడించారు. వారం క్రితం 52 కేజీలు వెయ్యి రూపాయలు చొప్పున ధర పలికిందని, ఇప్పుడు 1500 వందల నుంచి 1700 రూపాయల వరకు ధర ఉందన్నారు. అయినా సాగుకు ఖర్చు చేసిన పెట్టుబడితో పోల్చుకుంటే ధర గిట్టుబాటు కాలేదన్నారు. రైతులకు చేతల కష్టం తప్ప ఏమి మిగలలేదన్నారు. కావున ప్రభుత్వ స్పందించి మిరప రైతులను ఆదుకోవడంతోపాటు గిట్టుబాటులో కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరపున కోరుతున్నట్లు తిరుపాల్ రెడ్డి తెలిపారు.

## ఆడుదాం ఆంధ్రతో క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకోవాలి

### - డీపీఓ ఎం.ధనలక్ష్మీ సూచన



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** క్రీడలకు మరింత ప్రాధాన్యతనివ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రతో క్రీడాకారులు తమ సత్తా నిరూపించుకోవాలని డీపీఓ ఎం.ధనలక్ష్మి పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఆమె తిలకించారు.ఇందులో భాగంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా డిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ కబడ్డీ,ఖోఖో,బ్యాడ్మింటన్,బాస్కెట్ బాల్,క్రికెట్ తదితర క్రీడల్లో ప్రతిభావంతులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడా సంబరాలను నిర్వహిస్తోందన్నారు.అందులో భాగంగానే క్రీడలకు సంబంధించిన కిట్లను సైతం అందజేయడం జరిగిందన్నారు.గ్రామ,మండల, నియోజకవర్గ,జిల్లా,రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తారని,ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు,క్రీడాకారులు చక్కగా సద్వినియోగం చేసుకుని మండల,జిల్లా ప్రతిష్టను పెంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎంపీడీవో భాను ప్రసాద్,పీఈటీలు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ కు విశేష స్పందన

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి మండలం కోసువారిపల్లెలో బుధవారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ విజయలక్ష్మి రఘు, వైస్ ఎంపీపీ కోటిరెడ్డి ల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సందప్ప మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందడం హర్షనీమన్నారు. అనంతరం ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసిల్దార్ శ్రీనివాసులు, ఏఈలు అశోక్, హరినాథ్, సుజాత తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనుల వివరాలను గ్రామ సభకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు ఉంటే గ్రామ సభకు తెలియజేస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తి కి చెందిన సాంస్కృతిక కార్యక్రమాలు సబికులను అలరించాయి. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ సందేశం, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాల లఘు చిత్రం ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, సిద్ధారెడ్డి, ఎంఈఓ త్యాగరాజు, ఉపాధి ఇంజనీర్ రామన్న, కార్యదర్శి నరసింహులు, మాజీ ఎంపీటీసీ ఖాదర్ బాషా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.








## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

### -బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు

**మైదుకూరు మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వికాస్ భారత్ సంకల్పయాత్ర కార్య క్రమం మైదుకూరు అసెంబ్లీ చాపాడు మండలము వెదురూరు గ్రామంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమము లో కేంద్ర ప్రభుత్వం పథకాలు గురించి అందరికీ చెప్పడం,, గ్రామీణ సడక్ యొజన,గిరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు ప్రధాన మంత్రి ఆవాస యోజనసురక్షిత మంచి నీటి సరఫరా సరఫరా, పి ఎం ముద్ర యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష యాన్ భారత్, జన ధన యోజన, సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి భీమా యోజన ఆటల పెన్షన్ యోజన, స్వానిధి ది యోజన, పీఎం కిసాన్, గరీబ్ కల్యాణ్ యోజన, స్వదేశీ ధరశన పథకము, రైల్వే స్టేషన్ ల ఆధునీకరణ, వందే భారత్ రైళ్లు, నేషనల్ హైవేలుఅభివృద్ధి చేయడము ఏక లవ్య పాఠశాలలు ఈ కార్యక్రమం లు గురించి ప్రజలకు వివరముగా చెప్పడము జరిగినది.. నానో ఎరువులు పురుగు మందులు డ్రోన్ ద్వారా పిచికారి చేయు విధానం గురించి చెప్పడము జరిగినదిఈ కార్యక్రమంలో కడప జిల్లా మైదుకూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు చాపాడు మండలము ప్రెసిడెంట్ చంద్ర శేఖర్ రెడ్డి కిసాన్ మోర్చా లక్ష్మయ్య ,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి యెల్ల రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి,సుబ్బ రామి రెడ్డి, మైదుకూరు అర్బన్ మండల అధ్యక్షులు రామకృష్ణ కాజీపేట మండల అధ్యక్షులు అజయ్ బిజెపి అభిమానులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకో..!

### - మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఆవేదన

### - దువ్వూరులో మరుగుదొడ్లు నిర్మిస్తామని ఎంపీపీ



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల సర్వసభ్య సమావేశంలో తీసుకున్న సమస్యలు పరిష్కారం కాని ఈ సమావేశాలు ఎందుకని సర్పంచ్ లు ప్రశ్నించారు. మండలంలోని తమ గ్రామ పంచాయతీలోని సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని సర్పంచులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ఎంఈఓ భాస్కర్ మాట్లాడుతూ మండలంలో పాఠశాలకు నాడు –నేడు పనులు జరుగుతున్నాయన్నారు .అలాగే అమ్మబడి విద్యార్థులకు తమ తల్లులు ఖాతాలో పడుతున్నయని తెలిపారు. ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ జగనన్న సురక్ష ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలను విజయవంతంగా చేశామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల గురించి మండల సమావేశంలో తెలిపారు. గుడిపాడు సర్పంచ్ రాజుపాలెం మహబూబ్ షరీఫ్, మూడిండ్ల పల్లె సర్పంచ్ మంచాల రాజగోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ అధికారులకు తమ పంచాయతీ సమస్యలను చెప్పిన వినిపించుకోవడం లేదని ,విద్యుత్ సమస్యలు ఉన్నాయని తెలిపారు.గ్రామంలో పనులు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఎలా ఓట్లు అడగాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన ఓట్లను మళ్లీ చేర్చుకొనుటకు ఎవరిని అడగాలని గుడిపాడు సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ సమస్యలను అధికారులు సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని తెలిపారు. అలాగే మండల కేంద్రమైన మరుగుదొడ్లు లేవని వివిధ పత్రికలలో వార్తలు రావడంతో ఎంపీపీ స్పందించి దువ్వూరులో



మరుగుదొడ్లు నిర్మాణానికి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే మండలంలో తాగునీటి సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్, ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ రమాకుమారి, ఈవోపీఆర్డి శివప్రసాద్, వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఏఈ వీరారెడ్డి, ఐసిడిసి సిడిపిఓ సావిత్రమ్మ,, ఐసిడిసి సూపర్వైజర్ వరలక్ష్మి,సౌజన్య, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొత్త రవికుమార్

**కడప, మేజర్న్యూస్:** కడప జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు ఎన్నిక వివరాలు కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా పులివెందులకు చెందిన కొత్త రవికుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు తిరువీధుల ప్రకాశరావు, ముడియం రమణ,ఎన్నికల అధికారులు వెంకటసుబ్బయ్య, ప్రసాద్ , ప్రకటించారు... పడుచూరు.వెంకటేశ్వర్లు పాల్గున్నారు.బుధవారం కడప కన్యకా పరమేశ్వరి దేవస్థానం క్రింది భాగంలో జరిగిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుల ఎన్నికలో కొత్త రవికుమార్ కి 18 ఓట్లు రాగా ప్రొద్దుటూరుకు చెందిన కామిశెట్టి కృష్ణమూర్తి కి10 ఓట్లు రాగా అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన మరో అభ్యర్థి జమ్మలమడుగుకు చెందిన రాధా మనోహర్ కు ఒక్క ఓటు దక్కలేదు .ఈఎన్నికల కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య జిల్లా సంఘం సభ్యులు గా పరిగణి0చిన 33 మంది సభ్యులలో 28 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు...అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడు కొత్త రవికుమార్ ని ఆయన అభిమానులు శాలువా



కప్పి సన్మానించారు.

## ఒక్క ఛాన్స్ తో ప్రజలను మోసం చేసిన జగన్

### -జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



**చెన్నూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలను ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలను నమ్మించి మోసం చేశాడని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో నిరుద్యోగులకు ప్రతి సంవత్సరము రెండు లక్షల ముప్పై వేలు జాబ్ క్యాలెండర్ , కడప స్టీల్ ప్లాంట్,సీపీఎస్ రద్దు,మద్యపానం నిషేధం, విద్యుత్ చార్జీలు పెంచనని, అమరావతి రాజధాని మార్చనని చెప్పి నిట్టనిలువునా మోసం చేశారన్నారు. మోసం చేయడమే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సబ్ ప్లాన్ నిధులు 1.14 లక్షల కోట్లు దారి మళ్లించారన్నారు. పేద ప్రజలకు అందుతున్న 120 సంక్షేమ పథకాలు రద్దు చేశాడని గుర్తుచేశారు. 14 లక్షల అసైండ్ భూములు కబ్జాకు గురైతే కాపాడలేక చిన్న సన్న కారు రైతులకు అన్యాయం చేశాడన్నారు. చివరకు తన సొంత ఎమ్మెల్యేలు, ఎంపీలకు మోసం చేశాడని చివరకి తనను అధికారములోకి తీసుకొచ్చిన ప్రశాంత్ కిషోర్ కు మోసం చేశాడన్నారు. ఈ సమావేశంలో టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య,మైనారిటీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం,బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేతను కలిసిన టిడిపి నాయకుడు జయచంద్రారెడ్డి...



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి విశాఖపట్నం విచ్చేసిన జనసేన అధినేత కొణిదేల పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న సమస్యలపై ఆయనకు వివరించారు. అనంతరం వచ్చే ఎన్నికలలో టిడిపి జనసేన నాయకులు కలిసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని టిడిపి జెండా ఎగరవేస్తామని జయచంద్ర రెడ్డి జనసేన అధినేతతో సమావేశమై చర్చించారు.

## టిడిపి గెలుపు - రాష్ట్ర అభివృద్ధికి మలుపు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** టిడిపి గెలుపు, రాష్ట్ర అభివృద్ధికి మలుపని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి అన్నారు. బుధవారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 42వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 31వవార్డు బంగారయ్య కొట్టాలు, నేతాజీ నగర్ లలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు నాయకులు బచ్చల వీరప్రతాప్, స్థానిక నాయకులు చీమల శివారెడ్డి, మార్తల గురివిరెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, గోపిరెడ్డి, అంకిరెడ్డి, శేఖర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, వద్దిరెడ్డి రామామునిరెడ్డి, మార్తల బాలిరెడ్డి, దస్తగిరి, ఆవుల కృష్ణారెడ్డి, రంగస్వామి, తమటం రామసుబ్బారెడ్డి, మందాడి గురివిరెడ్డి, ద్వార్శల వెంకటరామిరెడ్డి, మర్తాల నారాయణరెడ్డి, మునిరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, గురుతేజా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, సోమాబాలయ్య, టప్పా మహబూబ్ బాషా, పాములేటి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కమర్షియల్ క్లర్క్, ఎస్టీబిఏ అందుబాటులో తీసుకొని రావాలని వినతి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** జమ్మలమడుగులో కమర్షియల్ క్లర్క్ మరియు ఎస్టీబిఏను అందుబాటులో తీసుకొని రావాలని డివిజనల్ రైల్వే సభ్యుడు వై.షమీర్ బాషా కోరారు. బుధవారం సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎన్.మనోజ్ ని కలిసి ఆయనకు షామీర్ బాష వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు ప్రజలు తత్కాల్ టిక్కెట్ల విషయం లో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లానని, ఈ సమస్యను వీలయినంత త్వరగా పరిష్కరించాలని కోరానని వివరించారు. జమ్మలమడుగు లో కమర్షియల్ క్లర్క్ మరియు స్టేషన్ టిక్కెట్ల బుకింగ్ ఏజెన్సీ అందుబాటులో తీస్కోరావాలని కోరానని తెలిపారు. ఇందుకు సీనియర్ డిసిఎం సానుకులంగా స్పందించి అతి త్వరలోనే అందుబాటులో వచ్చే విధంగ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.

## సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది : బిజెపి నంద్యాల జిల్లా ఇన్చార్జి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటలో బిజెపి ఆధ్వర్యంలో చౌక దుకాణాల ద్వారా ఉచిత బియ్యం సరఫరా చేస్తున్న ఆటోలకు మోడీ గారి స్టిక్కర్ అట్టించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలో ఉన్న అన్ని చౌక దుకాణం ద్వారా బియ్యం సరఫరా చేస్తున్న ఆటోలకు మోడీ గారి బొమ్మతో కూడిన స్టిక్కర్లు అతికించడం జరిగింది ఎందుకనగా కరోనా సమయం నుండి రాబో మరో ఐదు సంవత్సరాలు వరకు కూడా మోడీ గారు ఉచితంగా బియ్యం పేద ప్రజలకు అందిస్తున్న కింది స్థాయిలో ప్రజలకు జగనన్న బియ్యం సరఫరా చేస్తున్నట్టు అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారు కనుక రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకెళ్లినప్పుడు స్టిక్కర్ వేయడానికి కూడా మా దగ్గర డబ్బులు లేవు మీరే వేసుకోండి అనే అధికారులు చెప్పిన పేమట రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆటోలకు మోడీ గారి స్టిక్కర్ అతికించడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి కూడా సంపద సృష్టించకుండా వివిధ మార్గాల్లో అప్పులు చేస్తూ బటన్ నొక్కడం డప్పు కొట్టుకోవడం తప్ప వేరే అభివృద్ధి ఎలాంటి అభివృద్ధి జరగలేదని అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులన్నీ కూడా లేదా స్కీమ్స్ అన్నీ కూడా తమ పథకాలుగా చెప్పుకుంటూ ఈ ప్రభుత్వం స్టిక్కర్ ప్రభుత్వం అయిందని రాబోయే రోజుల్లో మిమ్మల్ని ఇంటికి పంపించడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపగల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు పట్టణ బిజెపి సీనియర్ నాయకులు భీమిశెట్టి వెంకటేశ్వర్లు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ సూర్యచంద్ర బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ వేణు ప్రసాద్ రాజు రైల్వే కోడూరు అసెంబ్లీ ఓ కన్వీనర్ గాదెల శ్రీనివాసులు బిజెపి నాయకులు పవన్ మోహన్ వినోద్ గణేష్ శివ పాల్గొన్నారు.

## యర్రగుంట్లలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ





**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** అధిష్టానం ఆదేశాలమేరకు నవంబర్ 1 నుంచి డిసెంబర్ 15 వరకు బాబు షురిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని దుపదపాలుగా నిర్వహిస్తూ వస్తున్న జమ్మలమడుగు నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ భూపేష్ సుబ్బిరామిరెడ్డి బుధవారం పట్టణంలో 4వ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి తెలుపుతూ ,తనను ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సీఎం సురేష్ నాయుడు, వార్డు నాయకులు జంగం జంగం రెడ్డి జగదీశ్ రెడ్డి కోడూరు శివారెడ్డి నాగిరెడ్డి పుల్లారెడ్డి వీర వెంకటేష్ వెంకట్ రెడ్డి మహీంద్రా రెడ్డి గంగిరెడ్డి, నాగేశ్వరరావు, పులికొండ,మరియు యర్రగుంట్ల టౌన్ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణులకు, బాలింతలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి

### -ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాల కొండయ్య
### -వైద్యసేవలకు ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేసుకోవాలి
### -జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం సాయంత్రం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య అంగన్వాడీల సమ్మె నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల గురించి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూనం మాలకొండయ్య మాట్లాడుతూ అంగన్వాడీలకు దేశంలోనే మెరుగైన జీతాలు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నామని వారు సమ్మె విరమించాలని కోరారు. ఉత్తమమైన జీతాలే కాకుండా చాలా ప్రభుత్వ పథకాలు వారికి అందుతున్నాయన్నారు. అంగన్వాడీల సమ్మె నేపథ్యంలో బాలింతలకు మరియు గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, బాలింతలకు మరియు గర్భిణీ స్త్రీలకు వైద్య సంబంధిత సేవలు కొరకు గ్రామాలలోని ఆరోగ్య వైద్యశాల, ఫ్యామిలీ డాక్టర్ తదితర ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషకాహార అవసరాలు తీర్చేందుకు తగిన ఏర్పాటు చేసుకోవాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## తెలుగు గంగ నీటిని చెరువులకు నింపి రైతులను ప్రజలను ఆదుకోండి



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు మండలంలోని, అలాగే మైదుకూరు మున్సిపల్ పరిధిలోని గ్రామాలలో ఉన్న శెట్టి వారి పల్లి, మైదుకూరుచెరువులకు తెలుగంగ ప్రాజెక్టు నీటిని విడుదల చేసి చెరువుల నింపి రైతులను వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రజలను ఆదుకోవాలని ఈరోజు మైదుకూరు మండలం వనిపెంటలో రైతులతో కలిసి మీడియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతు సేవా సమితి కడపజిల్లా అధ్యక్షులు ఏవి.రమణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంవత్సరం వర్షం లేక కరువుతో చెరువులన్నీ కూడా ఎండిపోయి ఉన్నాయని ఈ సమయంలో వీటిని నింపకపోతే వేసవిలోమరింత ఇబ్బంది ఎదుర్కొన వలసీవస్తుందని ఆయన అన్నారు. మండలంలోని తిప్పిరెడ్డిపల్లి ,ముదిరెడ్డిపల్లి చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని నింపుతామని 2014 వ సంవత్సరం నుండి అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం ఇప్పుడు పరిపాలిస్తున్న వైఎస్సార్ ప్రభుత్వం హామీల మీద హామీ లిస్తు ఆచరణలో పది సంవత్సరాలు అవుతున్న అమలు చేయడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే రైతు సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామాల రైతులతో కలిసి ఉద్యమిస్తుందని రమణ అన్నారు.ఈ కార్యక్రమంలో రమణతోపాటు రైతు సేవాసమితి నియోజకవర్గ అధ్యక్షులు మాడిశెట్టి సహదేవుడు, నియోజకవర్గ నాయకులు పుష్ప రాజ్, రైతులు కొండిశెట్టి సిద్దయ్య ,మోడీ గారి నారాయణ, పోకల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు రాయచోటిలో జరగబోయే సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రతి ఒక్కరూ తరలి వచ్చి జయప్రదం చేయాలని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్పిటిసి రమాదేవి , మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్య లు పిలుపునిచ్చారు. మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు , ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు ,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు రాయచోటికి తరలివచ్చి బిసి సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఇళ్లు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :**అమృతానగర్ లో తమకు కేటాయించిన తమ ఇళ్లు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కె.వెంకటేష్ కోరారు. స్థానిక ప్రెస్ఓక్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2000 సంత్సరంలో తనకు 214 ఫ్లాట్ను, 2002లో లక్ష్మిదేవికి 380 ఫ్లాటు, వీరమ్మకు 403వ ఫ్లాట్ను, డి.సుబ్బమ్మకు 404 ఫ్లాట్ను కేటాయిస్తూ అప్పటి తహసీల్దార్ వెంకటసుబ్బయ్య డిఫారాలను మంజూరు చేశారన్నారు. ఇళ్లు నివసించుకుని నిర్మిస్తున్న తమను 2008లో కొందరు దౌర్జన్యంగా తమ ఇళ్లరను ఆక్రమించుకుని బచటకు గెంటి వేశారన్నారు. దీనిపై పలుసార్లు కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని అధికారులు స్పందించి తమ ఇళ్లను తమకు స్వాదీనం చేయాలని కోరారు. కార్యక్రమంలో సుబ్బమ్మ, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృతి



**మదనపల్లి మేజర్ న్యూస్ :**మదనపల్లిలో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు. స్థానిక చిత్తూరు బస్టాండు బాకావాని తోటలో అనారోగ్యంతో బాధపడుతున్న సుమారు 65 ఏళ్ల మహిళను రాత్రి సమయంలో తీసుకొచ్చి ఎవరో వదిలి వెళ్లి పోయారు. స్థానికులు భోజన వసతి కల్పించినా చలి తీవ్రతకు ఆమె మంగళవారం రాత్రి మృతి చెందింది. స్థానికుల సమాచారంతో వన్ టౌన్ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పంచినామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## కర్ణాటక మద్యం తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**కర్ణాటక మద్యం అక్రమంగా మదనపల్లికి తరలిస్తున్న ముగ్గురిని మదనపల్లి ఎస్ ఈ బి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి సీఐ శ్రీహరి రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కర్ణాటక రాష్ట్రంలోని చింతామణి తాలూకా, రాయల్పాడు బస్ రోడ్డు వద్ద ఆలయ టెంపుల్ వద్ద తక్కువ ధరకు కర్ణాటక మద్యాన్ని కొనుగోలు చేసి 5 బాక్సలలో 432 హేవార్డ్ చీర్స్ విస్కీ 90 మి.లీ (38.880 లీటర్లు) టెట్రా ప్యాకెట్లను అక్రమంగా మదనపల్లికి తీసుకువస్తుండగా స్థానిక పార్లపల్లి వద్ద రోడ్డు తనిఖీలలో పట్టుబడినట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా మడకశిర కు చెందిన రాజ్ కుమార్ (23), కర్ణాటక బయలు గాని పల్లి కు చెందిన నారాయణ స్వామి ( 39), అరెస్టు చేసి వారి దగ్గర 60 వేల రూపాయల విలువచేసే మద్యం ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని చెప్పారు. ముద్దాయి మదనపల్లి బార్లపల్లి కు చెందిన (అరెస్టు చేయవలసి ఉంటుంది)గరడి బాలాజీ ఏ గిత్తోడు అలియాస్ రామస్వామి, తారాగణం ను అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు..

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం : ఆర్డీవో మురళి



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్ :** పెద్దమండ్యం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,మదనపల్లి ఆర్డిఓ మురళి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ప్రజల సమస్యలను సత్వరమే నమస్కారము కోసం ప్రభుత్వం జగనన్నకు చెప్పుదాం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మదనపల్లి ఆర్డీవో మురళి పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరము కోసం సచివాలయం వ్యవస్థ, 50 కుటుంబాలకు వాలంటర్ వ్యవస్థ ను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డి అన్నారు, అనతరం ప్రజల దగ్గర ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించారు ఇందులో అత్యధిక అర్జీలు రెవెన్యూశాఖ పై69,పంచాయతీ రాజ్ పై11,ఇరిగేషన్1,డిసెల్ వెల్ఫ్రే 1,ఏపి ట్రాన్స్కో2,హౌసింగ్1ఎల్డిఎం అన్నమయ్య1,పిడిడి ఆర్డిఏ2, ఏపిఎస్ఆర్టిసి ఆర్ఎం అన్నమయ్య3ఎడ్యుకేషన్2, జె డి అనిమల్ హ్యూస్బండరీ1 ఆర్డ్యూఎస్ 3,హెచ్ఎన్ఎస్ ఎస్ 1 బ్యాంకింగ్1, ఏడిడిసెల్డ్1 అర్జీ లు రావడం జరిగింది, మొత్తం101 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీఓ శ్రీధర్రావు, తహశీల్దార్ రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవిచంద్ర, హౌసేయింగ్ డిఈ శ్రీహరిరావు, డిఐఓ లక్ష్మి నారాయణ, ఏడి సర్వేర్ జయరాజ్ ,సిఐ మధు, ఎస్ఐ రామంజనేయుడు,ఈఓఆర్డీ జనార్దన్ ,ఏపిఓ మురళి ,ఆర్ డబ్యూ ఎస్ఈఈ హరి ప్రసాద్, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు రెడ్డి,వేటనరీ డాక్టర్ విక్రమ్ రెడీపీ ,ఉస్మాన్ హౌసింగ్ ఏఈ సందీప్, పిఆర్ ఏఈ షావాజ్,ఎంపీపీ పూర్ణచంద్రి రమేష్,జడ్పీటీసీ పీరమ్మ దొరస్వామి,పంచాయతీ కార్యదర్శి లు విఆర్వో లు ,సర్పంచ్ లు భాష, విశ్వనాధ్, విశ్వనాధ్ రెడ్డి, పద్మావతి, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాలే మర్పురంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర




**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మాలేమర్ పురం గ్రామపంచాయతీలో వికషిత్ భారత సంకల్ప యాత్ర ప్రారంభమైనది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజలలో తీసివేయాలని ఉద్దేశంతో ఈ యాత్రను అన్ని గ్రామ స్ చి వా ల య్ యా ల ల లో పంచాయతీలలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే అధికారులు అన్ని గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు నిన్నటి దినమున మాలమారి పురం పంచాయతీలో ఈ యాత్ర జరిగింది స్థానిక యువ నాయకుడు సర్పంచ్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లేకి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు అవగాహన కల్పించడం చాలా మంచి పరిణామం ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యామిని ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

### -పుత్తా నరసింహారెడ్డి..

**కమలాపురం మేజర్ న్యూస్:**తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల అవసరాలను గుర్తించి వారికి మేలు చేస్తామని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నలింగాయ పల్లె గ్రామంలో నరసింహారెడ్డికి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి ఆయన అనుచరులు పుత్త సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరిని కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా గ్రామంలో పుత్తా నరసింహారెడ్డి ఇంటింటికి వెళ్లి టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు తెలిపిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల అందిస్తామన్నారు. ఈ పథకాలలో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.పార్టీలో చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు, ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు రాఘవరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి,కడప పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఎల్లారెడ్డి, దివాకర్ రెడ్డి, మెరిన్ ప్రసాద్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రసవత్తరంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

**సిద్దవటం మేజర్ న్యూస్:**సిద్దవటం మండలంలోని 10 సచివాలయాల పరిధిలో రెండవ రోజు బుధవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు రసవత్తరంగా జరిగాయి. మండలంలోని సిద్దవటం, వంతాటిపల్లి, పెద్దపల్లి, మాధవరం-1, మాధవరం -2, బొగ్గిడివారిపల్లి తదితర సచివాలయాల్లో క్రికెట్, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పీడీలు, పీఈటిలు, అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**రామాపురం, మేజర్న్యూస్:** కారు ద్విచక్ర వాహనం ఢీకొని గోపాల్ అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం మండలంలోని సుద్దమల గ్రామం బయా రెడ్డి గారిపల్లి హరిజనవాడకు చెందిన బుచ్చనపల్లి గోపాల్ రామాపురం మండల పరిధిలోని గువ్వల చెరువు ఫారెస్ట్ బీట్ నందు ప్రొటెక్షన్ వాచర్ గా పనిచేస్తు గువ్వల చెరువు నుండి విధులు ముగించుకుని %ూ్రా04 ాూజు% 9778 నెంబర్ గల టూవీలర్ లో ఇంటికి వెళ్తుండగా సుద్దమళ్ళ క్రాస్ రోడ్డు సమీపంలో లక్కిరెడ్డిపల్లె వైపు నుంచి రామాపురం వైపు వెళ్తున్న %ూ్రా37 ాూఔ% 4445 నెంబర్ గల బొలెరో వెహికల్ టూవీలర్ ను ఢీకొని టూవీలర్ తో సహా చింతచెట్టుకు బొలెరో ఢీకొంది. బైక్ లో ఉన్న గోపాల్ అక్కడిక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి తమ సిబ్బంది చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# ఘనంగా అయోధ్య రాములోరి అక్షింతలతో గ్రామోత్సవం

## -జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన పులివెందుల



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి అయోధ్య నుంచి అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధర్వంలో రాములోరి అక్షింతలు చేరాయి  అయోధ్య రాములోరి అక్షింతలతో హిందూ ఐక్యవేదిక సభ్యులు, హిందూ బంధువులతో పాటు రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు జైశ్రీరామ్ జైశ్రీరామ్ నామస్మరణతో పులివెందుల మారుమ్రోగింది ఈ గ్రామోత్సవం కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి హనుమాన్ విగ్రహంతో హిందూ బంధువులు అక్షింతలను తల మీద పెట్టుకొని గ్రామోత్సవాన్ని నిర్వహించారు ఈ గ్రామ ఉత్సవం ఆంజనేయస్వామి దేవాలయం నుండి పూల అంగళ్ళ మీదుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు నిర్వహించారు హిందూ బంధువుల  ఇంటికి రాములోరి అక్షింతలను అందజేస్తామని హిందూ ఐక్యవేదిక సభ్యులు తెలిపారు ఈ గ్రామోత్సవంలో సరస్వతీ విద్యా మందిరం పాఠశాల విద్యార్థులచే చెక్కభజన గురు స్వామి నాగరాజు నిర్వహించిన చెక్కభజన అందరినీ ఆకట్టుకుంది.

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2023లో మిట్స్ విద్యార్థుల ప్రతిభ



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ చదువుతున్న విద్యార్థులు అల్ ఇండియా కౌన్సిల్ అఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్,న్యూ ఢిల్లీ వారు నిర్వహించిన స్మార్ట్ ఇండియా హాక్ థన్ –2023లో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర రాష్ట్రంలోని కొల్హాపూర్ నగరంలోని కొల్హాపూర్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాక్థన్ పోటీలలో చివరి సంవత్సరం సైబర్ సెక్యూరిటీ చదువుతున్న హర్ష,ఉమేష్ కుమార్,సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న మనోజ్ఞ,కార్తీక్ వర్మ,మూడవ సంవత్సరము చదువుతున్న దేవి మని,సిద్దిఖ్ లు సీనియర్ సాఫ్ట్వేర్ ఎడిషన్ లో రోబస్ట్ హ్యూమన్ టార్గెట్ డిటెక్షన్ అను ప్రాజెక్టును ఈ పోటీలలో తయారుచేసి ప్రశంసలు పొందినట్లు ఆయన అన్నారు.రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థులు ఈ ప్రాజెక్టును తయారు చేసి వివరించి ప్రతిభ కనపరిచినట్లు,ఇందుకు గాని విద్యార్థులకు ప్రశంసా పత్రము మరియు జ్ఞాపికను అందజేసినట్లు ఆయన అన్నారు.విద్యార్థులను  కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ విభాగాధిపతులు డాక్టర్ గంగ దేవి,దీపాంకర్ రాయ్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఇంటి వద్ద అంగన్వాడీల ధర్నా



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ప్రొద్దుటూరు అంగన్వాడి కార్యకర్తలు సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ ఇంటి ముందర బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ తక్షణం జీతభత్యాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లుకు వినతిపత్రం ఇచ్చి తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు చీర–సారే పంచిన కుటుంబం తమదని, రిటైర్మెంట్ నాడు 50వేల రూపాయలు కాదు రెండు లక్షల రూపాయలు అంగన్వాడీలకు చెల్లించాలని డిమాండ్ చేసిన వ్యక్తి తానని తెలిపారు.  ప్రస్తుతం అంగన్వాడీలకు వస్తున్న జీతభత్యాలు సరిపోవు అనటం తన వ్యక్తిగత అభిప్రాయంగా పేర్కొంటూ, వైసీపీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమేనని, అలాంటి నేపథ్యంలో అంగన్వాడీలకు తమ ప్రభుత్వం మొండి చేయి చూపదని, 15 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరసనలు తమ దృష్టికి వచ్చాయని, అంగన్వాడీల జీతం పెంచాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని, అయితే కాస్త సమయం పడుతుందని ఆయన హామీ ఇవ్వటంతో అంగన్వాడీలు ధర్నాను విరమించారు.

# మేలు చేసిన ప్రభుత్వాన్ని గుర్తించాలి : సచివాలయం కన్వీనర్ పరిమళ



**రాజుపాళెంమేజర్ న్యూస్:** అందించిన సంక్షేమ పథకాల ద్వారా జరిగిన మేలును ప్రజలు గుర్తించి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రి చేయాలని సచివాలయం కన్వీనర్ కసిరెడ్డి పరిమళ అన్నారు. బుధవారం సాయంత్రం పర్లపాడు లో జరిగిన ఏపీకే జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా సచివాలయం దగ్గర వైసిపి పార్టీ జెండా, జడ్పీ హైస్కూల్ వద్ద డిజిటల్ బోర్డును గ్రామ పంచాయతీ స్థాయి సచివాలయం కన్వీనర్ కసిరెడ్డి పరిమళ ఎంపిటిసిసభ్యురాలుప్రవల్లికఆవిష్కరించారు. అనంతరం జరిగిన గ్రామ సభలో పరిమళ మాట్లాడుతూ సచివాలయం  వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుతున్నాయన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి జగనన్న చెప్పిన మేరకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద ఎత్తున ప్రజలకు లబ్ధి చేకూరింది లేదన్నారు. అభివృద్ధి పనులు కాకుండా ప్రజల సంక్షేమ పథకాలు రైతులకు అందించిన సహాయం పర్లపాడు గ్రామపంచాయతీకిరూ13,07,43,188 కోట్ల రూపాయలు ప్రయోజనం కలిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి షాకిర్ అలీ ఖాన్ మండల సచివాలయం కన్వీనర్ శేఖర్ రెడ్డి మండల వైసీపీ నాయకుడు మధుసూదన్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న సుబ్బరాయుడు తదితరులతోపాటు పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలము బోజ్జవారిపల్లె గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించినప్పుడు ఆ గ్రామవాసులు తమ ఊరిలో శ్రీరాముని గుడి లేదని ఎమ్మెల్యేని అడగగా ఆ గుడి నిర్మాణం మీకు అయ్యే ఖర్చులో తాను కూడా కొంత డబ్బులు ఇస్తానని తెలియజేయడం జరిగినది ఆ మాట ప్రకారము బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వారి సతీమణి  రాచమల్లు రమాదేవి ద్వారా ఆ గ్రామంలో నిర్మించిన రామాలయం వద్ద ఆలయ పెద్దలకు 5 లక్షల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, సోమల వారి పల్లి పంచాయతీ సర్పంచ్ మోపూరి ప్రశాంతి, జిల్లా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ కొండ ధనలక్ష్మి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల పద్మ, ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ రమణారెడ్డి, ఎంపిటీసి మాదవి, మాజీ ఎంపిటీసి హేమలత, కన్వీనర్ లు ఫక్రుద్దీన్, వెంకట రమణ, వెంకట సుబ్బారెడ్డి, ఆలయ పెద్దలు చెన్నారెడ్డి, ప్రతాపరెడ్డి, బాబురావు, ఈశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గర్భిణీలకు,పిల్లలకు అందని పౌష్టికాహారం

## -చిట్వేలులో తెరవని అంగన్వాడీ కేంద్రాలు అధికారుల అజమానిషి కొరవడిన వైనం

**చిట్వేలు మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు అంగన్వాడి కేంద్రాలు పూర్తిగా మూసేసి తమకు ఇచ్చే జీతభత్యాలకు పెంచాలని కోరుతూ నిరవధిక సమ్మెకు దిగిన విషయం  విధితమేదాదాపు ఇన్ని రోజులు కావస్తు ఉన్నా కూడా ప్రభుత్వం స్పందించకపోవడం అంగన్వాడీలు స్కూల్స్ ఓపెన్ చేయకపోవడం వలన మండలంలో దాదాపు ఒకటో రెండో తప్ప మిగతా అంగన్వాడీ కేంద్రాలు అన్ని మూసివేయడం ప్రతిరోజు  పిల్లలకు బాలింతలకు అందాల్సిన పౌష్టికాహారం గత 15 రోజుల నుంచి ఎక్కడా కూడా పౌష్టికాహారం పిల్లలకి ఇవ్వడం లేదని అలాగే బాలింతలకు ఇవ్వవలసిన వాటిని కూడా సరిగా బాధితులకు అందడం లేదని మండల ప్రజలు తీవ్రస్థాయిలో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. అటు ప్రభుత్వం  ఇటు ఉద్యోగస్తులు  ఎవరూ పట్టు విడవకపోవడంతో సమ్మె ఇంకా ఎన్నిరోజులు జరుగుతుందో అర్థం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు ఉద్దేశం చాలా గొప్పది అయినప్పటికీ కూడా ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం చాలీచాలని జీతాలతో అంగన్వాడీ వర్కర్లు ప్రస్తుతం పనిచేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసి బాలింతలకు అంగనవాడి  కేంద్రాలు అందించవలసిన ఆహారాన్ని యధావిధిగా కొనసాగే దానికి ప్రయత్నం చేస్తారని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.






# ఆడుదాం ఆంధ్ర ఆరోగ్యానికి మిత్ర

**కలసపాడు మేజర్ న్యూస్ :** గోపవరం మండలం రాచాయపేట పంచాయతీ నందు రెండో రోజు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లొ రాచాయపేట బూత్ కన్వీనర్ చల్లా రవిచంద్రారెడ్డి, ఈవోపిఆర్డి హసీనా  పాల్గొన్నారు, అలాగే అందరు క్రీడాకారులు బాగా ఆడాలి, ఏ ఆటలో అయినా ప్రతిభ కనపరిస్తే పై స్థాయికి తీసుకొని పోయే బాధ్యత నాది అయన క్రీడాకారులను ప్రోత్సహించారు ఈ కార్యక్రమం లొ ఏ ఈ ఓ ఎన్ ఓబయ్యసచివాలయం సిబ్బంది, లోకల్ నాయకులు తిరుపాల్, వాలంటీర్ లు ఫణి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మీపోరాటంలో మీవెంటే ఉంటాం

## - మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు జీతాలు పెంచాలంటూ చేస్తున్న సమ్మెకు మద్దతుగా మంగళవారం ప్రొద్దుటూరు పురపాలక కార్యాలయం ఎదుట చేస్తున్న మున్సిపల్ కార్మికుల నిరవదిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మద్దతు ఇచ్చారు. వారి డిమాండ్లను నెరవేర్చుటకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, వెంకట కొండయ్య, అమీర్ బాష, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటశాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకో..!

## - 16వ రోజు అంగన్వాడీల నిరసన

## - ఆర్డీవో శ్రీనివాసులకు వినతిపత్రం

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి  ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అంగన్వాడీ వర్కర్లు,సంఘ నాయకులు డిమాండ్ చేశారు . బుధవారం మండల కేంద్రమైన దువ్వూరు తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా 15వ రోజు అంగన్వాడి కార్యకర్తలు తమ డిమాండ్లను నెరవేర్చాలని నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ జగనన్న మాట తప్పకుండా తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు.అనంతరం  జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు దువ్వూరు వచ్చిన సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు తమ డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే తీవ్రంగా ఆందోళన చేపడతామని అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

## - కడప టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** కడప నగరంలో రవీంద్ర నగర్ లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి , జనసెన ఇంఛార్జి సుంకర శ్రీనివాస్ గారు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఎమ్మెల్యే అంజాద్ బాషా అభివృద్ధి పేరుతో నిధులు కేటాయించుకుని , కడప నగరం మొత్తం సర్వనాశనం చేశారని కడప నగరంలో ఒక్క కిలోమీటర్ కూడా వాహన దారుడు నడవలేని పరిస్థితి ఉందన్నారు. బగ్గావంక సుందరీకరణ పేరుతో ఇళ్ళులు కూల్చి, ప్రజలకు సరైన సుదుపయలు కల్పించలేదని ఎమ్మెల్యే అంజాద్ బాషా ఏం అభివృద్ధి చేశారని తెలిపారు..బాగున్న సెంటర్ల కూడళ్లు కూల్చి, వాళ్ళ మనుషులకు వర్కులు ఇచ్చుకుని నాసిరకంమైన పనులు చేశారని తెలిపారు.కూడళ్లు కాదు బాగు చేయాల్సింది, పేద ప్రజల సమస్యలు పట్టించుకోండి అని అన్నారు.బుగ్గవంక పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణ పనులు చేసి, ప్రజల ఇళ్ళ వద్ద మట్టి కుప్పలను వదిలేసి వెళ్ళారని తెలిపారు.

# ప్రతిభ కొలమానంగా ఆడుదాం-ఆంధ్ర



## - ఎంపిడిఓ దివిజ సంపతి

**వేంపల్లె మేజర్ న్యూస్:**క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న ప్రతిభను కొలమానంగా గుర్తించి వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వేంపల్లె మండల అభివృద్ధి అధికారిణి దివిజ సంపతి అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లపల్లి, కత్తులూరు గ్రామాల్లో ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో రానించి తమ ప్రతిభను చూపాలని ఆకాంక్షించారు. అలాగే 47 రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి, ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మాజీ సర్పంచ్ ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి క్రీడాకారులను అభినందించి, ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు రాజవర్ధిని, అనిల్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి

విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో

కడప సిటీ, క్రైం

టౌన్, అర్బన్

జమ్మలమడుగు నియోజకవర్గంలో

జమ్మలమడుగు అర్బన్,

మైలవరం,

పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో

ప్రొద్దుటూరు రూరల్, అర్బన్

మైదుకూరు నియోజకవర్గంలో

చాపాడు, ఖాజీపేట,

బీ మఠం

బద్వేలు నియోజకవర్గంలో

బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్

బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో

రాయచోటి క్రైం, సంబేపల్లి

పీలేరు నియోజకవర్గంలో

గుర్రంకొండ

రాజంపేట నియోజకవర్గంలో

ఒంటిమిట్ట, వీరబల్లి

ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో

మదనపల్లి రూరల్, అర్బన్

తంబళ్లపల్లె నియోజకవర్గంలో

పిటియం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్

ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :

80740 10854

98854 04140

76720 42522

# అంగన్వాడీలకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తాం

## -అంగన్వాడీల సమస్యలి పరిష్కారానికి కృషి

## :ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:**అంగన్వాడీలకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డిని నియోజక వర్గ పరిధిలోని అంగన్వాడీలు కలసి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మంత్రి బొత్సా సత్యనారాయణతో ఈ రోజే ఫోన్లో మాట్లాడుతానని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో జీతాలు పెంచి పబ్బం గడుపుకునే మనస్తత్వం సీఎం జగన్ ది కాదన్నారు. ఎన్నికలు అయిన తరువాత మంచి చేయాలని చూసే గొప్ప మనస్తత్వమన్న నాయకుడన్నారు.టి డి పి హయాంలో అంగన్వాడీ వర్కర్లకు రూ.7 వేలు జీతం ఉండగా వైఎస్ఆర్ సిపి అధికారంలోకి వచ్చిన మరుసటి నెలలోనే రూ 11,500 లకు పెంచిన ఇషయాన్ని గుర్తు చేశారు. అలాగే హెల్పర్లు (ఆయాల)కు రూ 4500 నుంచి రూ.7 వేలకు పెంచారన్నారు. అలాగే ఉత్తమ సేవలందిస్తున్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లుకు ప్రోత్సాహంగా నెలకు రూ 500 చెల్లిస్తోందన్నారు. వర్కర్లు, హెల్పర్లుకు గరిష్ట వయో పరిమితిని 62 ఏళ్లకు పెంచడం, అంగన్వాడీ వర్కర్లకు తమ సర్వీసు చివరి నాటికి రూ 50 వేల బెనిఫిట్ ను రూ లక్షకు పెంచడం, హెల్పర్లకు సర్వీసు చివరి నాటికి బెనిఫిట్ రూ.20 వేల నుంచి రూ.40 వేలకు పెంచడంపై సానుకూల నిర్ణయాలు తీసుకున్నారన్నారు. హెల్పర్లకు అంగన్వాడీ వర్కర్ గా అవకాశం కల్పించేందుకు గరిష్ట వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచడం, టిఏ, డిఏలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి చెల్లించడం జరుగుతోందన్నారు. 2013 నుంచి అంగన్వాడీలకు పదోన్నతులను అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, వైఎస్ఆర్ సిపి ప్రభుత్వమే ప్రమోషన్లు కల్పించి 560 గ్రేడ్ 2 సూపర్ వైజర్ పోస్టులను భర్తీ చేసిందన్నారు.సూపర్ వైజర్ పరీక్షలు రాసే వారి వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వ తీసుకున్న నిర్ణయంతో తొమ్మిదేళ్లుగా ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్న వారికి వయోపరిమితి పెంపు ఎంతో ఉపయోగపడిందన్నారు. వర్కర్లు, హెల్పర్లకు ఈ ఏడాది నుంచి ప్రమాద బీమా రూ.2 లక్షల వరకు చెల్లిస్తుండడం జగన్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అంగన్వాడీలకు భవన నిర్మాణాలు, రిపేర్లు, సుందరీ కరణ, వాల్ పెయింటింగ్స్, మౌలిక సదుపాయాలు, తదితర చర్యలతోనూ కార్పోరేట్ తరహాలో విద్యనందించేలా అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. జీతాల



పెంపు, ఏడేళ్ల నుంచి రావాల్సిన డిఏ లు, ఆప్స్ , సెల్ ఫోన్ అప్ డేట్స్, రిటైర్మెంట్ అయిన తరువాత పెన్షన్ పొందే సమస్యలను ప్రభుత్వ దృష్టికి బాధ్యతగా తీసుకెల్తామన్నారు. సీఎం జగన్ మహిళా పక్షపాతి అని అన్నారు. ఆశ వర్కర్లకు రూ.3వేల నుంచి రూ.10 వేల వరకు వేతనాలను పెంచిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. పారిశుధ్యపు కార్మికులకు మినిమమ్ రూ.18 వేలు వేతనాలను ఇవ్వాలని. ఆలోచనలు చేసిన వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు. ఇవ్వన్ని కూడా ఎన్నికలు అయిన తరువాత చేశారని, ఎన్నికల ముందు కాదన్నారు. జగనన్న సంపూర్ణ పోషణ కిట్ ద్వారా బలవర్ధక ఆహారాన్ని ఇచ్చే కార్యక్రమం చాలా గొప్పదన్నారు.ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వమిదన్నారు. కస్తూర్బా, మోడల్ స్కూల్స్ లలో పనిచేస్తున్న టీచర్ల సమస్యలను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అర్హులందరికీ పక్కా గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలోనూ ప్రకలకు తోడుగా నిలిచామన్నారు. కరోనా ఆసుపత్రులలోనే రోగులతో కలసి ఉండి ధైర్యాన్ని కల్పించామన్నారు. రాష్ట్రంలో మొదటి గానే రాయచోటి లో ఆక్సిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. నియోజక వర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. వందలాది ఎకరాల భూములను శాశ్వత అభివృద్ధి పనులకు సేకరించామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.





# ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైకాపా ప్రభుత్వం విఫలం

**- టిడిపి అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తాం**

**- తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు స్పష్టం**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆరోపించారు.న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా అంగన్వాడీలు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలో పాల్గొన్న విషయం తెలిసిందే.స్థానిక ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో సమ్మె నిర్వహిస్తున్న అంగనవాడీ సిబ్బందికి బుధవారం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో టిడిపి,తెలుగు యువత నాయకులు సమ్మెలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికల సమయంలో తప్పుడు హామీలు,అమలుకాని వాగ్దానాలతో గద్దెనెక్కి అన్ని శాఖల ఉద్యోగులను,కార్మికులను మోసం చేశారని ఆరోపించారు.తెలంగాణలో అంగన్వాడీ అండ్ హెల్పర్లకు కనీస వేతనం ఇస్తుంటే,ఏపీలో మాత్రం గొడ్డు చాకిరీ చేయిస్తున్నారని విమర్శించారు.న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారన్నారు.కానీ ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు.అన్ని శాఖల ఉద్యోగులను,కార్మికులను మోసగించి,అన్యాయం చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు.తెలుగుదేశం పార్టీ పాలనలోనే ఉద్యోగులకు అన్ని విధాలా మేలు జరిగిందన్నారు.2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని,ఆ తరువాత ఉద్యోగులకు మేలు చేస్తామంటూ ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు అరుణ్ తేజ్,బండి అమర,హెూటల్ శంకర్ మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిల్లా వాసి నియామకం

**కడప మేజర్ న్యూస్:**యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జులు రక్ష రామయ్య, మమతా నాగిరెడ్డి యువజన కాంగ్రెసు రాష్ట్ర అధ్యక్షులు లక్క రాజు రామారావు చేతుల మీదగా నంది మండలం సుశీల్ కుమార్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమాక పత్రం తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం నందిమండలం విజయ్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ నేను గతంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పనిచేయడం జరిగిందని కనుక పార్టీ నన్ను గుర్తించి నాకు ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పదవి ఇవ్వటం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. నా పదవికి సహరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. రాబోవు ఎన్నికల్లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడం నా ఏకైక లక్ష్యంగా నేను ముందుకు పోతానని తెలియజేస్తున్నాను.




# ఎన్నికల సమరానికి తెదేపా శ్రేణులు సమాయత్తం కావాలి

**- బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీని వేగవంతం చేయాలి**

**- తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ జి.శంకర్ యాదవ్**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** ఎన్నికల సమరానికి తెలుగుదేశం శ్రేణులు సమాయత్తం కావాల్సిన సమయం ఆసన్నమైందని టిడిపి ఇంచార్జ్ జి.శంకర్ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం కురబలకోట మండలం,అంగళ్లు భారత్ కళ్యాణ మండపం నందు తెలుగుదేశం,జనసేన పార్టీల సమన్వయ సమావేశం,ఓటర్ వెరిఫికేషన్,సాధికార సారథులు,భవిష్యత్తుకు గ్యారంటీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జి.శంకర్ యాదవ్ తోపాటు నియోజకవర్గ పరిశీలకులు గురవారెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,జనసేన పార్టీ ఇంచార్జ్ పి.సాయినాథ్,కురబలకోట,పెద్దమండ్యం తెదేపా అధ్యక్షులు వై.జి.సురేంద్ర,జిట్టా వెంకటరమణ,కురబలకోట ప్రధాన కార్యదర్శి రెడ్డిశేఖర్,యూనిట్ ఇంచార్జ్ వై.జి.రమణలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జి.శంకర్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలకు సమయం చాలా తక్కువగా ఉందని,యుద్ధప్రాతిపదికన సాధికార సారథుల నియామకం చేసుకోవాలని,ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ముగించాలని కోరారు.రానున్న వారం రోజుల్లో డోర్ టు డోర్ ప్రచారం ప్రారంభిస్తామని,ప్రతి ఊరికి,ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో ఇంటింటికీ తీసుకువెళతామని శంకర్ యాదవ్ తెలిపారు.నియోజకవర్గంలో 90 వేల ఇళ్లకు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేరాలన్నారు.వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశాంతమైన తంబళ్లపల్లి నియోజకవర్గం దాడులు,దౌర్జన్యాలు, అరాచకాలు పెరిగిపోయాయన్నారు.ఈ నాలుగేళ్ల కాలంలో 1000 ఎకరాల భూదోపిడి జరిగిన్నట్లు ఆయన ఆరోపించారు.తనను రాజకీయంగా దెబ్బ కొట్టడానికి అంగళ్లు ఘటనలో తనపై కేసు నమోదు చేయలేదన్నారు.తనను నియోజకవర్గంలో తిరగనీయకుండా కుట్రలు పన్నారని,తంబళ్లపల్లి ఎవరబ్బ జాగీరు కాదని,నియోజకవర్గ ప్రజల కోసం దేనికైనా సిద్ధమని స్పష్టం చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి తెలుగుదేశం,జనసేన పార్టీల జెండాను నియోజకవర్గంలో ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అనంతరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ ఇంఛార్జ్ జి.శంకర్ యాదవ్ మరియు కొందరు టిడిపి నేతలకు విభేదాలు ఉన్నాయంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,ఇది పూర్తిగా అవాస్తవమన్నారు.చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు వేటికి అవే ప్రత్యేకమన్నారు.నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి టిడిపి – జనసేన కూటమి గెలుపునకు కృషి చేయాలన్నారు.అనంతరం టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం టికెట్ ఎవరికి కేటాయించిన కలిసికట్టుగా పనిచేయాలన్నారు.తంబళ్లపల్లి నియోజక వర్గంలో వైకాపా ఆగడాలు మితిమీరిపోయాయని విమర్శించారు.ఈ నాలుగున్నరేళ్ల కాలంలో బీసీలపై దాడులు,దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు.అనంతరం కురబలకోట మండల అధ్యక్షులు వై.జి.సురేంద్ర,యూనిట్ ఇంచార్జ్ వై.జి.రమణలు మాట్లాడుతూ మండలంలో బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి తెదేపా మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తామన్నారు.సకాలంలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిమ్మరాయుడు,నూర్ అహ్మద్,తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు జి.శ్రీనాథ్ రెడ్డి,తెలుగు యువత రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి,టిడిపి ఎస్టీ సెల్ రాజంపేట పార్లమెంట్ నాయకులు నటరాజ నాయక్, కురబలకోట మండల తెలుగు యువత అధ్యక్షులు పి.ఆర్.వెంకట శివ,ఆలం వల్లి మరియు టిడిపి,జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.